
# మంత్రి కొల్లు రవీంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విక్కుర్తి



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 20**

గనులు, భూగర్భ శాస్త్ర, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్రకు ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కొల్లు రవీంద్ర జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం మచిలీపట్నంలోని కొల్లు రవీంద్ర స్వగృహంలో కలిసిన విక్కుర్తి శ్రీనివాస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్రతో శ్రీనివాస్ కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుంచి మచిలీపట్నం నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత రవీంద్ర కే దక్కుతుందన్నారు. తాను నిర్వహిస్తున్న శాఖలకు వన్నె తెచ్చే విధంగా మంత్రి రవీంద్ర పాలన సాగిస్తున్నారని ఈ సందర్భంగా రవీంద్ర సేవలను శ్రీనివాస్ కొనియాడారు.

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

## చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన తాడికొండ చిన్నా...



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 20**

కృష్ణాజిల్లా అవనిగడ్డ ఎమ్మెల్యేమండలి బుద్ధప్రసాద్ గారి తనయులు, జనసేన పార్టీ యువనేత మండలి వెంకట్రామ్ (రాజా) పుట్టినరోజు సందర్భంగా చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో టీడీపీ నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) మరియు ఘంటసాల, చల్లపల్లి మండలాలకు చెందిన కూటమి నేతలు 25 మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మోర్ల శివ, అచ్చంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు, పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, శ్రీకాకుళం ఉపసర్పంచ్ శీలం శ్రీనివాస్, తాడేపల్లి ఉపసర్పంచ్ కొడాలి లక్ష్మణ్, టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన పార్టీ అధ్యక్షులు కొండవీటి నాని, వేములపల్లి టీడీపీ నేత పాటిబండ్ల నరేష్, కొండవీటి కోటి, జన్ను నాంచారయ్య, జనసేన పార్టీ నాయకులు మాదాసు వినయ్, అరేపల్లి డాంగే కుమార్, పావులూరి పసి మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెనడికి ఎమ్మెల్యే జూలకంటి నివాళులు..



**మాచర్ల జూన్ 20 (పెన్ పవర్)**


మాచర్ల పట్టణం, 13వ వార్డుకు చెందిన సీనియర్ న్యాయవాది, దివంగత కుంటి కెనడి పార్థివ దేహాన్ని శుక్రవారం మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సందర్శించి.., ఘనంగా నివాళులర్పించారు. కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## యోగా డే ను విజయవంత చేయండి..!

### -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

**మాచర్ల: జూన్ 20 (పెన్ పవర్)**

ప్రపంచ వ్యాప్తంగా జరగనున్న 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 5 గంటలకు మాచర్ల క్రీడా మైదానంలో వేలాది మందితో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగా సమ్మేళనానికి ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనంలో ప్రజలు, పుర ప్రముఖులు, అధికారులు, కూటమి నేతలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై.., యోగా విశిష్టతను అవగాహనపర్చుకోవాలని ఆయన కోరారు. శిక్షణ పొందిన యోగా నిపుణులచే, భారీ ఏర్పాట్లతో నిర్వహిస్తున్న యోగా దినోత్సవానికి ప్రతిఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



# వైయస్ జగన్‌ను లేకుండా చేయాలని కూటమి కుట్ర

**దీనిలో భాగంగానే బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యలు**

**మండిపడ్డ మాజీ మంత్రి విడదల రజిని**

**పల్నాడులో వైయస్ జగన్ పర్యటన విజయవంతం**

**పోలీసులతో పన్నిన కుట్రలు ఫలించలేదు**

**జగన్‌కు జనంలో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారు**

**కూటమి పాలనపై తీవ్రమవుతున్న ఆగ్రహంకు భయపడుతున్నారు: మాజీ మంత్రి విడదల రజిని**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 20:**

మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌ను లేకుండా చేయాలనే కుట్రకు కూటమి ప్రభుత్వం తెగబడుతోందని మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. పల్నాడుజిల్లా చిలకలూరిపేట క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకూ వైయస్ జగన్‌కు పెరుగుతున్న ఆదరణ, కూటమి పాలనపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహాంను చూసి భయంతో రాజకీయంగా ఆయన ఉనికినే లేకుండా చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే టీడీపీ సీనియర్ నాయకుడు బుచ్చయ్యచౌదరి ఎటువంటి దారుణమైన వ్యాఖ్యలు చేశాడో మొత్తం రాష్ట్ర ప్రజలంతా చూశారని అన్నారు. ఈ వ్యాఖ్యలను వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఇంకా ఆమె ఎమన్నారంటే... ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు ఏకంగా మాజీ సీఎం వైయస్ జగన్‌ను భూస్థాపితం చేస్తానంటూ మాట్లాడారు. ఆయన పార్టీలోని మరో టీడీపీ సీనియర్ నేత బుచ్చయ్యచౌదరి విచక్షణ మరిచి వైయస్ జగన్‌కు హాని కలిగిస్తామనే రీతిలో దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఇవ్వన్నీ చూస్తుంటే టీడీపీ తెర వెనుక ఏదో కుట్ర చేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయి.

**ప్రజాధరణకు పల్నాడు పర్యటనే సాక్ష్యం**

పల్నాడు జిల్లాలో వైయస్ జగన్ పర్యటనను కూటమి ప్రభుత్వం అడ్డుకునేందుకు ఎంత ప్రయత్నించినా ప్రజలు మాత్రం ఆయనను అక్కున చేర్చుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కూటమి ప్రభుత్వం వైయస్ఆర్‌సీపీకి చెందిన నాయకుడు నాగమల్లేశ్వరరావును పోలీసుల ద్వారా తీవ్రంగా వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వైయస్ జగన్ వస్తున్న నేపథ్యంలో మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని మోహరించి, ఆయన పర్యాటనను విఫలం చేయాలనే కుట్రతో కూటమి ప్రభుత్వం వ్యవహరించింది. ఈ పర్యటనకు వాహనాలను అందించకూడదని ట్రావెల్ ఏజెన్సీలను బెదిరించారు, పెట్రోల్ బంక్‌లు, హోటళ్ళను బలవంతంగా మూసివేయించారు. అయినా కూడా ప్రజలు పెద్ద ఎత్తున వైయస్ జగన్‌ను చూసేందుకు తరలివచ్చారు. వైయస్ జగన్‌కు అడుగుడుగునా స్వాగతం పలుకుతూ రోడ్లపై పోటెత్తారు. వైయస్ జగన్ అంటేనే దేశంలోనే అత్యంత ప్రజాధరణ పొందిన నాయకుడు. ఈ కూటమి ప్రభుత్వ మోసాన్ని గుర్తించామంటూ వైయస్ జగన్‌కు ప్రజలు తమ మద్దతును ప్రకటించారు.

**చనిపోయిన వారిపైనా రాజకీయమా?**

వైయస్ జగన్ పర్యటనలో దురదృష్టవశాత్తు ఇరువురు చనిపోతే, దానిని కూడా వివాదంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం శతవిధాలుగా ప్రయత్నించింది. వైయస్ జగన్ కాన్వాయి వాహనం తగిలి సింగయ్య అనే వ్యక్తి చనిపోయారంటూ ఒక తప్పుడు ప్రచారం చేశారు. అలాగే సత్తెనపల్లిలో ఒక యువకుడు సొమ్మసిల్లి పడిపోయాడు, అతడిని ఆసుపత్రికి తరలించే సరికే అతడు చనిపోయాడు. ఈ ఘటనలు గురించి తెలియగానే వైయస్ఆర్‌సీపీ నేతలు వారి కుటుంబసభ్యులను పరామర్శించడం, ఆ కుటుంబాలకు ఆర్థిక సాయంను అందచేయడం కూడా జరిగింది. ఆ కుటుంబాల పట్ల మా బాధ్యతను ఎక్కడా మరిచిపోలేదు. చివరికి వారి అంత్యక్రియల్లో కూడా పార్టీ నేతలు ఎంతో బాధతో పాల్గొని, ఆ కుటుంబాలను ఓదార్చడం జరిగింది.

**అమాయకుల ప్రాణాలను బలికొన్నది చంద్రబాబు కాదా?**

చంద్రబాబు గతంలో సీఎంగా ఉండి, గోదావరి పుష్కరాల సందర్భంగా తన ప్రచారయావతో 29 మందిని బలితీసుకున్నారు. ఇరుకుసందుల్లో సభలను పెట్టి, జనాలను ఎక్కువగా చూపాలనే ప్రయత్నంలో భాగంగా కందుకూరిలో ఎనిమిది మందిని పొట్టనపెట్టుకున్నారు. అలాగే గుంటూరులో టీడీపీ తరుపున చీరెల పంపిణీ పేరుతో మహిళలకు ఆశచూపి, తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితిలో ముగ్గురు చనిపోయారు. చంద్రబాబు అసమర్థ పాలనలో తిరుపతి క్యూలైన్లలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వీరి కుటుంబాలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఈ మరణాలు చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యలు కావా? తన వల్ల జరిగిన దారుణాలను చంద్రబాబు మరిచిపోయారా?.

## ఓటు హక్కు ధనిక,పేద తేడా లేకుండా రాజ్యాంగం ఇచ్చింది.ఓటుని ఆయుధం లా వినియోగించు కోవాల్సిన బాధ్యత మనదే.. తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 20:**

ఓటు హక్కు ధనిక,పేద తేడా లేకుండా రాజ్యాంగం ఇచ్చిందని,ఓటుని ఆయుధం లా వినియోగించు కోవాల్సిన బాధ్యత మనదే అని చిలకలూరిపేట మండలం తహసీల్దార్ మరియు సహాయ ఎన్నికల అధికారి మహమ్మద్ హుస్సేన్ అన్నారు. చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామం లోగల శారదాంబ జిల్లా పరిషత్ హైస్కూల్ లో రావు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా, ప్రతి ఎన్నికలో నిర్భయంగా ధనం, బహుమతులు ప్రస్తావన లేకుండా భవిష్యత్ లో ఓటు వేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.తహసీల్దార్ మాట్లాడుతూ ఓడ ను నడిపే నావికుడు నిష్ణాతుడుగా ఉండాలని కోరుకున్నట్లే చట్ట సభలకు పంపే సభ్యులను ఎన్నుకోవాలని అన్నారు. 18 ఏళ్ళు నిండాక వచ్చే ఓటు హక్కు నిజాయితీ గా ఉపయోగించుకో వాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే లు మన గళాన్ని వినిపిస్తారు కనుక నాయకత్వ లక్షణాలున్న వారికే ఓటు వేయాలన్నారు. డబ్బులు తీసుకోకుండా ఓటు వేస్తే చట్ట సభలో మన




గురించి వారు పోరాడే వీలుంటుందన్నారు. జర్మనీ నియంత హిట్లర్ ఒక్క ఓటు తో గెలిచి చేసిన విధ్వంసం గుర్తుంచుకోవాలి అన్నారు. చాలా దేశాల్లో ఇప్పటికి సమాన ఓటు హక్కు లేదన్నారు. ఓటు సరిగ్గా వేయకపోవడం వల్ల పొరుగు దేశాలు అయిన శ్రీలంక, మయన్మార్, నేపాల్, బంగ్లాదేశ్, వియాత్నం లో ప్రజాస్వామ్యం విఫలం అయిందన్నారు.అవగాహన కార్యక్రమం లో రావు సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ ధనలక్ష్మి, నరేంద్ర శర్మ, బి శంకర్, కంచరగుంట సుజాత,షేక్ షకీలా, షేక్ షమ్మీ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ ఎస్ఐగాడి. అశోక్

**విజయపురిసౌత్: జూన్ 20 (పెన్ పవర్)**



నాగార్జునసాగర్, విజయపురి సౌత్ ఎస్ ఐ గా డి.అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా అశోక్ విధులు నిర్వహించి నాగార్జున సాగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్ ఐ అశోక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్య కలాపాలు, జూదం, అక్రమ రేషన్ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు సోమయ్య,రామకృష్ణ రెడ్డి,సింగయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన టిడిపి నేతలు

**కారంపూడి జూన్ 20 (పెన్ పవర్)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని టిడిపి నేతలు అన్నారు. శుక్రవారం మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య, సర్పంచ్ పుష్పలత శివరాం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు టిడిపి నేతలు శంకుస్థాపన చేశారు. రూ.40 లక్షతో కళ్యాణ మండపాల నిర్మాణానికి... రూ. 18 లక్షతో ఇసుక వాగు కల్వర్టు నిర్మాణానికి... రూ.12 లక్షతో హిందూ స్మశాన వాటిక నిర్మాణానికి.... రూ. 12 లక్షతో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండప మరమ్మత్తులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు ఆశయం యోగాంధ్ర ..
# జగన్ లక్ష్యం నేరాంధ్ర : ప్రత్తిపాటి

**కూటమిప్రభుత్వం రాష్ట్రప్రగతికి తపనపడుతుంటే.. జగన్ ఏపీవినాశనానికి పాటుపడుతున్నాడు : ప్రత్తిపాటి**

**భవిష్యత్ లో జగన్ ...తన పార్టీవారికి ప్రపంచ ప్రఖ్యాత నేరగాళ్లతో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తాడేమో?: ప్రత్తిపాటి**

**వైసీపీ హాయాంలో గిట్టుబాటుధర.. ధరలస్థిరీకరణ నిధి దస్త్రాలకే పరిమితమైంది :ప్రత్తిపాటి.**

**పంటలబీమా..రైతు భరోసా ప్రకటనల్లో గొప్పగా.. క్షేత్రస్థాయిలో చప్పగా అమలైంది : ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 20:**

చిలకలూరిపేట: బర్లీ పొగాకు రైతుల్ని ఆదుకునే దిశగా ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించడం శుభపరిణామం. ఎన్నాళ్లనుంచో బర్లీ పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులకు ప్రభుత్వం పరిష్కారమార్గం చూపింది. ప్రభుత్వం చేపట్టిన కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా, రైతులకు ఇబ్బందులు లేకుండా అన్నిచర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరుతున్నాం. రైతులు కూడా అధికారుల సూచనల ప్రకారం తేమశాతం..బేళ్లు కట్టుడుతో పాటు. నిర్ణీతబరువు ప్రమాణాలు పాటిస్తూ, బేళ్లను సకాలంలో మార్కెట్లకు తరలించి, మంచి ధర లభించేలా చేసుకోవాలి. జగన్ ప్రభుత్వంలా రైతుల్ని వంచించడం... వారిని ఆత్మహత్యలకు ప్రేరేపించి, రైతు కుటుంబాలను రోడ్లపాలు చేయడం లాంటివి కూటమిప్రభుత్వం చేయదని చెప్పడానికి పొగాకు కొనుగోళ్లే నిదర్శనం. సమస్యల్ని రాజకీయం చేసి, లబ్ధిపొందాలనే ఆలోచన తప్ప... పరిష్కరించి ప్రజలకు మేలు చేయడం జగన్ కు తెలియదు. వైసీపీ హాయాంలో గిట్టుబాటుధర.. ధరల స్థిరీకరణ నిధి కేవలం దస్త్రాలకే పరిమితమైతే... పంటలబీమా... రైతు భరోసా ప్రకటనల్లో గొప్పగా..క్షేత్రస్థాయిలో చప్పగా అమలైంది. ఇచ్చిన మాట ప్రకారం పొగాకు కొనుగోళ్లు చేపట్టిన ప్రభుత్వానికి. ముఖ్యమంత్రికి రైతాంగం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం.



**చంద్రబాబు యోగాంధ్ర అంటుంటే..జగన్ నేరాంధ్ర అంటున్నాడు**

చంద్రబాబు ఆశయం యోగాంధ్ర అయితే.. జగన్ లక్ష్యం నేరాంధ్ర. రాష్ట్ర ప్రగతికి... పునర్నిర్మాణానికి కూటమిప్రభుత్వం కృషిచేస్తుంటే, ఏపీ వినాశనమే ధ్యేయంగా జగన్ పాటుపడుతున్నాడు. ప్రజావేదిక విధ్వంసంతో కొత్తగా పాలన ప్రారంభించినప్పుడే జగన్ మనస్తత్వం ఏమిటో ప్రజలకు అర్థమైంది. అలాంటి వ్యక్తి నుంచి మంచిని.. మానవత్వాన్ని ఆశించడం పిచ్చితనమే అవుతుంది. గతఎన్నికల్లో ప్రజలు వైసీపీని రప్పా...రప్పా అని రప్పాడించి 11కు పరిమితం చేసినా జగన్ తలబిరుసు తగ్గలేదు. నేరస్తులు.. రౌడీలు... ఖూనీకోర్లకు వత్తాసుపలుకుతున్న జగన్ తన పార్టీ పేరును, గుర్తుని కూడా వారి ఆలోచనలు..సూచనల ప్రకారం మార్చుకుంటే మంచిది. భవిష్యత్ లో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన నేరస్తులతో తన పార్టీ శ్రేణులకు జగన్ ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించినా ఆశ్చర్యం లేదు. “ అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

# యోగా డే ను విజయవంతం చేయండి: గోళ్ళ. సురేష్ యాదవ్



**కారంపూడి, జూన్ 20 (పెన్ పవర్)**

ప్రపంచ వ్యాప్తంగా జరగనున్న 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 6 గంటలకు కారంపూడి పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానంలో పెద్ద యత్తున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగా సమ్మేళనానికి మండల ప్రజలు తరలిరావాలని మండల టిడిపి అధ్యక్షులు గోళ్ళ. సురేష్ యాదవ్ శుక్రవారం తెలిపారు. ఈ సమ్మేళనంలో ప్రజలు, పుర ప్రముఖులు, అధికారులు, కూటమి నేతలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై.., యోగా విశిష్టతను అవగాహనపర్చుకోవాలని ఆయన కోరారు. శిక్షణ పొందిన యోగా నిపుణులచే, భారీ ఏర్పాట్లతో నిర్వహిస్తున్న యోగా దినోత్సవానికి ప్రతిఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన... ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర.



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 20**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 28వ డివిజన్‌లో హౌసింగ్ బోర్డు కాలనీ "0" లైన్ లో రూ 34 లక్షలతో సీసీ డ్రైన్లు, వెంకటరమణ కాలనీ 4వ లైన్ అండ్ 5వ లైన్ లలో రూ.50 లక్షలు, సీతమ్మ కాలనీ "0" లైన్ అడ్డరోడ్లు సిసి రోడ్లు, డ్రైనుల రూ.50 లక్షలు మొత్తం రూ. 1కోటి 34లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని డివిజన్లలో పనులు చేస్తున్నాము. వైసీపీ కార్పొరేటర్లు గెలిచిన చోట కూడా పక్షపాతం చూపకుండా అభివృద్ధి చేస్తున్నాము. 28వ డివిజన్ లో ఇప్పటికే భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాము. అదేవిధముగా ఈ డివిజన్ లో ఉన్న పార్కును మున్సిపల్ లేదా ఎంపీ నిధులతో అభివృద్ధి చేసి ఈ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తయారు చేస్తాము. మేయర్ కోవెలమూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ.. 28వ డివిజన్ లో గడిచిన 5 ఏళ్ళ కాలంలో అభివృద్ధి కుంటుపడింది. ఎమ్మెల్యే గళ్లా మాధవి గెలిచిన తరువాత కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో ప్రతి డివిజన్ ను అభివృద్ధి చేశారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవికి మున్సిపాలిటీ తరపున నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తాము. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తెల్లగోర్ల అప్పారావు (ఏపీ యాదవ్), మదమంచి శ్రీనివాస్, మామిడి రామారావు, నల్లూరి శ్రీనివాస్, ఉండవల్లి సాంబశివరావు, రవి, పగడాల రాము, కన్నా, మాధవి రావు, రఘు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడిలో ఘనంగా రెవిన్యూ డే వేడుకలు

## రైతుల సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం: తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్



**పెన్ పవర్ కారంపూడి జూన్20**

కారంపూడి తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం రెవిన్యూ డే నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజలు వారి సమస్యలు తాహసిల్దార్ కు విన్నవించుకున్నారు. తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో రెవిన్యూ సమస్యలపై వెంటనే దృష్టి సారించి.. పరిష్కరిస్తానని తెలిపారు. రెవిన్యూ పై తనకు పూర్తి పట్టు ఉందని ఆయన అన్నారు. వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తమ దృష్టికి తేవాలని కోరారు. గ్రామాలలో రీ సర్వేను ప్రజలందరూ సద్వినియోగ చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

# ఆకలితో ఉన్నవారికి కడుపు నింపడమే మా ధర్మం

## "రాత్రంతా నిద్రలేక పోయినా... ఆకలితో ఉన్నవారి ముఖంలో చిరునవ్వు చూడటం మాకెంతో సంతృప్తినిచ్చింది"

### జన చైతన్య సమితి అభినవ సేవా యాత్ర







**గుంటూరు, పెన్ పవర్ జూన్ 20:**

అర్ధరాత్రి 11 గంటల సమయం. చాలామంది విశ్రాంతి నిద్రలో ఉన్న వేళ. కానీ ఓ చిన్న శబ్దంఃఒక ఫోన్ కాల్ఃగుండెతో సేవ చేసే మనుషుల్ని మేల్కొలిపింది. "పల్నాడు జిల్లా పెదకూరపాడు దగ్గర జరిగిన ఓ ఫంక్షన్లో ఆహారం మిగిలిపోయింది..." అంటూ కొర్లకుంట శ్రీనివాసరావు ఫోన్ చేసి చెప్పిన వెంటనే, జన చైతన్య సమితి సభ్యులు ఆలస్యం చేయలేదు. సమితి కార్యదర్శి అన్నవరపు స్టాలిన్ బాబు నాయకత్వంలో జట్టు వెంకటేశ్వర్లు ఇంటికి చేరింది. అక్కడ మిగిలిన అన్నం, కూరగాయల కూరలు, పకోడీలు... అన్నీ శుభ్రంగా సేకరించి, 40 కిలోమీటర్ల దూరంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్ వరకు తీసుకెళ్లారు. ఆ సమయం రాత్రి 12 దాటిపోయింది. రోడ్లు నిశ్శబ్దంగా ఉన్నాయి. కానీ వీరి హృదయాల్లో మాత్రం ఏదో గొప్ప కార్యాన్ని చేస్తామనే ఉత్సాహం నిండిపోయింది. ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల వరకు 150 మంది ఆకలితో ఉన్నవారికి ఆహారాన్ని అందించారు. "ఈ భూమిపై అన్నదానానికి మించిన దానం లేదు. మిగిలిన ఆహారాన్ని విసిరేయకుండా పేదలకు ఇవ్వడమే నిజమైన సేవ" అని స్టాలిన్ బాబు అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్ సయ్యద్ ఖాదర్ బాషా మాట్లాడుతూ, "నిద్ర లేకపోయినా... ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టే భాగస్వాములం కావడం మాకు గొప్ప అనుభూతిని ఇచ్చింది" అన్నారు. జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ, "పల్నాడు జిల్లాలో మిగిలిన ఆహారాన్ని వృధా కాకుండా, రాత్రి సమయంలో కూడా గుంటూరు జిల్లాలో ఆకలితో ఉన్నవారి వద్దకు తీసుకెళ్తున్నాం. ఇది మనందరి బాధ్యత" అని అన్నారు. ఆహారం వృధా కాకుండా పేదల వద్దకు చేరాలన్న లక్ష్యంతో పని చేస్తున్న ఈ సమితి జిల్లాలో ఉన్న అందరికీ అభ్యర్థిస్తుంది. "మీ ఇంట్లో, ఫంక్షన్లో ఆహారం మిగిలిందా? వెంటనే 8886777767 / 9848977677 నంబర్లకు కాల్ చేయండి. మీ చిన్న సమాచారంతో ఎవరికైనా పెద్ద భోజనం దక్కుతుంది." ఒక టిఫిన్ బాక్స్... ఓ పాకెట్ కూర... ఓ మానవతా హృదయం... ఇవన్నీ కలిసినప్పుడు ఓ జీవితానికి వెలుగు చూపించవచ్చు.జన చైతన్య సమితి – నిద్రను తాకట్టు పెట్టి ఆకలి తీరుస్తున్న మానవతా మానవులు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.. "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అన్న మాటలకు నిలువెత్తు నిదర్శనం జన చైతన్య సమితి సంస్థ సేవ దృక్పథం.

# పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

## బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు

## నిరంతరం వాహనతనిఖీలు -అర్బన్ సీఐ పి రమేష్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 20**

పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణకు పట్టణ ప్రజలు సహకరించాలని అర్బన్ సీఐ పి రమేష్ కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని నానాటికి ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ సహకారంతో పలు సంస్కర్ణలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు సమస్య తీవ్ర దృష్ట్యా పట్టణ పరిధిలో మరికొంతమంది సిబ్బందిని ట్రాఫిక్ నియంత్రణ కోసం కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఇంటి నుంచి బయటకు వచ్చే క్రమంలోనే వాహనానికి సంబందించిన అన్ని రకాల పత్రాలను వెంట ఉంచుకోవాలని కోరారు. ఎంతో మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడటమో, క్షతగాత్రులగా మారటమో నిత్యం జరుగుతుందని హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనాలను అతివేగంగా నడపటం, విన్యాసాలు చేయడం, ఇతరులకు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వాహనాల తనిఖీ నిరంతం కొనసాగుతుందని, పోలీసులు అడిగి నప్పుడు వాహనం తాలుకు ధృవపత్రాలు చూపించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో గంజాయి విక్రయాలు, సేవనం జరిగితే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, బహిరంగంగా మద్యం సేవిస్తూ పట్టుబడ్డా వారిపై కేసులు నమెదు చేయడం జరుగుతుందన్నారు. సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించటమే మార్గమని తెలిపారు.

## ప్రత్తిపాటి ఆదేశాలతో పరిష్కారమైన

# సుభాని నగర్ మంచినీటి సమస్య



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 20:**

చిలకలూరిపేట : పట్టణంలోని సుభాని నగర్ 28వ వార్డులో గత కొన్ని నెలలుగా నెలకొన్న మంచినీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఈ సమస్యపై వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావుకు విన్నవించారు.వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందిని తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, వెంటనే మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సుభాని నగర్‌లోని మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారి డి. ఈ. అబ్దుల్ రహీం స్వయంగా రంగంలోకి దిగారు. గత నాలుగు రోజులుగా ఆయన సుభాని నగర్‌లోని మంచి నీటి సరఫరా ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ పరిశీలన అనంతరం, మంచినీటి సమస్యను విజయవంతంగా పరిష్కరించారు.ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారి డి. ఈ రహీంతో పాటు మున్సిపల్ అధికారులు, 28వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మంచినీటి సమస్య పరిష్కారంతో సుభాని నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దళారులకు పొగాకు అమ్మి మోసపోవద్దు -పేట ఎమ్మార్వో విజ్ఞప్తి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 20**

చిలకలూరిపేట : పొగాకు రైతులు దళారులకు తమ పొగాకును అమ్మి మోసపోవద్దని పేట ఎమ్మార్వో (తహసీల్దార్) అబ్దుల్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. బర్లీ పొగాకు రైతులు తమ వద్ద ఉన్న పొగాకును మధ్యవర్తులకు అమ్ముకోవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన పొగాకు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఆయన సూచించారు. మీడియా సమావేశంలో మాట్లాడిన ఎమ్మార్వో, అన్నదాతల వద్దకు దళారులు వస్తే ఊరుకోవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, వారికి సరైన ధర లభించేలా చూస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం పొగాకు కొనుగోలు కేంద్రాన్ని యడ్లపాడు మండలం మైదవోలు పరిధిలోని స్పైసెస్ పార్కులో శుక్రవారం కలెక్టర్ అరుణ్ బాబు ప్రారంభించారని తహసీల్దార్ అబ్దుల్ హుస్సేన్ తెలిపారు. ఈ కేంద్రంలో రైతులు కొన్ని నియమాలను పాటించి స్వేచ్ఛగా తమ పొగాకును అమ్ముకోవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట వ్యవసాయ అధికారిని సరిత కూడా పాల్గొన్నారు. రైతులు ప్రభుత్వ



నిబంధనలను పాటించి, దళారుల బారిన పడకుండా తమ పొగాకును ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధి పొందాలని అధికారులు కోరారు.

## జిల్లా పరిషత్ కార్యాలయం నిర్మించి 60 ఏళ్లకు పైగా అయింది. మరమ్మత్తుల నిమిత్తం 30 లక్షలు కేటాయించారు..

### జిల్లాపరిషత్తు చైర్మన్ కత్తెర హె నీ.క్రిస్టినా..



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 20:**

గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు చైర్మన్ కత్తెర హె నీ క్రిస్టినా పరిశీలించారు. జిల్లా పరిషత్తు కార్యాలయం నిర్మించి 60 ఏళ్లకు పైగా అయింది. దీంతో కార్యాలయంలో చాలా చోట్ల స్లాబుల పెచ్చులు ఊడి పగుళ్లు ఇచ్చి సిబ్బందికి ఇబ్బందికరంగా మారడంతో మరమ్మత్తుల నిమిత్తం 30 లక్షలు కేటాయించారు. దీంతో కార్యాలయం లోని కారిడార్, స్లాబ్ ,మరుగుదొడ్లు మరమ్మతులు చేపట్టారు. చైర్మన్ క్రిస్టినా వీటిని పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గతంలో పలు సందర్భాల్లో పెచ్చులూడి పడిన సంఘటనలు ఉండటంతో వెంటనే మరమ్మత్తులు చేయటానికి ఆమె ఆదేశాలు జారీ చేశారు. జరుగుతున్న పనుల పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యోగాతో మంచి ఆరోగ్యం మున్సిపల్ కమీషనర్ వేణుబాబు

**మాచర్ల జూన్ 20 (పెన్ పవర్)**

యోగాతో మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చునని మున్సిపల్ కమీషనర్ వేణుబాబు అన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మాచర్ల మున్సిపల్ ఆఫీసులో మే 21వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు ఉదయం 6:30 నుండి 7 గంటల 30 నిమిషాల వరకు మున్సిపల్ కమిషనర్ డి. వేణు బాబు గారి అధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా వేణుబాబు మాట్లాడుతూ యోగా క్రమం తప్పకుండా చేయటం వలన శరీరానికి ఉల్లాసం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ తనువు, మనసు, శరీరాన్ని ఏకం చేసే ఒకే ఒక సాధనము యోగా అని వివరించారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగా చేసి ఆరోగ్యవంతులుగా జీవించాలని సూచించారు. అనంతరం నెల రోజులుగా శిక్షణ ఇస్తున్న గురువులు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టుగోవిందరెడ్డి, హేమలతలను మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



# పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

## నాణ్యత కలిగిన వాటికి క్వింటా 12000 చొప్పున కొనుగోలు..









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 20:**

చిలకలూరిపేట : యడ్లపాడు మండలం లోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీ పరిధిలో ఉన్న సుగంధ ద్రవ్యాల పార్కులో ఉన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాములో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ లో రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని అలా నమోదైన వాటిని షెడ్యూల్ ప్రకారం వారి మొబైల్ కు సమాచారం అందిస్తామన్నారు. నాణ్యత కలిగిన వాటికి క్వింటా 12000, తక్కువ ఉన్న వాటికి క్వింటా 6000 చొప్పున చెల్లించటం జరుగుతుందన్నారు. ప్రతిరోజు 200 బేళ్లు మాత్రమే కొనుగోలు జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా నల్ల బర్లీ సాగు 8912.93 హెక్టార్లు సాగు అయిందని, దీనికి గాను దిగుబడి 94956.4 క్వింటాలు ఇంకా ఉందని తెలిపారు.భవిష్యత్తులో పొగాకు సాగు చేయవద్దని,పంట విరామం ప్రకటించాలని,దీనిపై వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు రైతులకు అవగాహన కలుగ చేయాలని, గత సంవత్సరం పంట కొనుగోలు బాగున్నా ప్రస్తుత సంవత్సరం సాగు పెరిగిందని,దానితోడు దిగుబడులు అధికంగా రావటం కొనుగోలు మందగించడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులు గమనించిన ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు వెసులు బాటు కల్పించిందని, జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు.అనంతరం రైతులతో కలసి పొగాకు పరిశీలన నిర్వహించి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మురళీ, మార్కెఫెడ్ ఉమ్మడి గుంటూరు జిల్లా మేనేజర్ టి.నరసింహారెడ్డి, కృష్ణాజిల్లా మేనేజర్ మురళీ కిషోర్, డిసిఎంఎస్ బిజినెస్ విభాగ మేనేజర్ హరి గోపాల్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాముల మేనేజర్ బి.సురేష్ అర్జీవో మధులత,ఐటిసి మేనేజర్ కందుల బాలాజీ,హెచ్ఎర్ మేనేజర్ చెరుకూరి నాగేశ్వరరావు, డిఎం మార్క్ ఫెడ్ బి.మురళీ కిషోర్,ఏడిఏ మస్తానమ్మ, హరి ప్రసాద్,ఎంపీడీవో హేమలత దేవి,తాసిల్దార్ విజయశ్రీ, నియోజకవర్గ టీడీపి,బీజెపి,జనసేన నాయకులు, రైతు సంఘాల నాయకులు,రైతులు,స్థానిక అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# న్యాయవాదిపై అన్ పార్లమెంటరీ పదాలు వాడుతూ దుర్భాషలాడిన దానికి నిరసన

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోవిధులు బహిష్కరించిన న్యాయవాదులు న్యాయమూర్తులకు విజ్ఞాపన పత్రం అందజేత...





**చిలకలూరిపేట రూరల్, పెన్‌పవర్, జూన్ 20:**

చిలకలూరిపేట : స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించిన న్యాయవాదులు విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి వి హెచ్ ఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ వేణుబాబు అతని కుటుంబంపై విశాల్ మార్ట్ లో జరిగిన ఘటనకు సంబంధించి పోలీస్ స్టేషన్ ఎఫ్ ఐ ఆర్ నమోదు కాగా నమోదు చేసిన పోలీసుల పైన,బాధితుడు వేణు బాబుపై అక్కడే ఉన్న పలువురుపై శిరీష భాయ్ అనే మహిళ కొంత మందిని వెంట వేసుకొని పోలీస్ స్టేషన్లోనే పోలీసుల సమక్షంలో పోలీసు స్టేషన్, పోలీసులు ,లాయర్లు అన్న కనీస మర్యాద లేకుండా ఆన్ పార్లమెంటరీ పదాలు వాడుతూ ఇష్ట రీతిన దుర్భాషలాడినందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి విధులు బహిష్కరించి గౌరవ న్యాయమూర్తులకు విజ్ఞాపన పత్రాన్ని అందజేసినట్లు బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# చిలకలూరిపేట పుర ప్రజలందరికీ మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 20:**

చిలకలూరిపేట: పట్టణంలో ఈరోజు ఉదయం 6:00 గంటలకు రైతు బజార్ రోడ్డు నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరగనుంది. మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది. నిత్యజీవితంలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి, ఇటువంటి మహత్తరమైన యోగాను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. చిలకలూరిపేట పురపాలకసంఘం పుర ప్రజలందరినీ ఈ యోగా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, దీనిని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. యోగా ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, సామూహికంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా సమాజంలో ఐక్యతను, ఆరోగ్యం పట్ల అవగాహనను పెంపొందించినవారమవుతాము.పట్టణ ప్రజలందరూ ఈ యోగా దినోత్సవానికి విచ్చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్, పి శ్రీహరి బాబు తెలిపారు.



# మంచికి మారుపేరు మానవత్వానికి ప్రతిబింబం మా నారా భువనేశ్వరికి పుట్టినరోజు వేడుకలు..

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 20**

నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాము ఈ సందర్భంగా టిడిపి పార్టీ జిల్లా బీసీ అధికార ప్రతినిధి లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతి మహిళ విజయం వెనుక పురుషుడి సహకారం ఉంటుందో, ఉండదో చెప్పలేను కానీ ప్రతి మగాడి విజయం వెనుక స్త్రీ మాత్రం ఖచ్చితంగా ఉంటుంది. మీరు హెరిటేజ్ సంస్థను విజయపథంలో నడిపిస్తున్న తీరు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న అసమాన సేవా కార్యక్రమాలు ఎందరో మహిళలకు ఆదర్శం బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో సాయం చేసిన నారా భువనేశ్వరి కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ రానన్న రోజుల్లో మీరు ప్రతి పనిలో కూడా విజయం సాధించాలని మీరు నమ్ముకున్న దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు గృహిణిగా మీ భాద్యతలు పక్కగా నిర్వహిస్తూనే మాకు దైవంతో సమానులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి అడుగులో మీ సహకారం అమోఘం ఏడుపదుల వయసులో ఆయన అంత చలాకీగా పనిచేయడం చంద్రబాబు నాయుడు పట్ల మీ శ్రద్ధ ప్రేమాభిమానాలు తెలియజేస్తుంది. ఒక పురుషుడు ఉన్నతంగా ఎదగడంలో తల్లి పాత్ర ఎంతో ముఖ్యమైనది. అలాగే ఒక పురుషుడు ఎటువంటి వత్తిడి లేకుండా తన వృత్తికి వందశాతం న్యాయం చెయ్యాలంటే కుటుంబ సహకారం మరీ ముఖ్యంగా భార్య సహకారం చెప్పుకోదగ్గది అందుకే మా నాయకుడి ప్రతి విజయం లో మీది సగ భాగం,మీరు ఇలాగే చిరునవ్వుతో ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ నారా భువనేశ్వరి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాను జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు. కార్యక్రమములో పాల్గొన్నవారు రూరల్ మండలం అధ్యక్షురాలు తోట లక్ష్మీ కుమారి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఎన్నుకొల్లు భగత్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో యోగా శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్20:**

యోగాంధ్ర కార్యక్రమం సందర్భంగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన రెండు రోజుల యోగా శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమము నిర్వహించబడినది. కేర్ యోగా న్యాచురోపతి మెడికల్ కాలేజ్, పిట్లవారిపాలెం వారి అనుసంధానంతో ఈ శిక్షణా తరగతులు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగ పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి సంపదని యోగా ద్వారా శారీరిక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించ వచ్చునని కావున ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కొంత సమయం యోగాసనాలకు కేటాయిస్తే ఒత్తిడి నుండి అధికమించ వచ్చునని తెలిపారు. సెక్రటరీ మానం నాగేశ్వరావు మాట్లాడుతూ యోగా సాధన తో శరీర దృఢత్వంతో పాటు మానసిక ఆనందాన్ని పెంపొందించ వచ్చునని దానివలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ పారేపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ విధులలో పని ఒత్తిడి అధిగమించడానికి యోగ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రమాదేవి మాట్లాడుతూ అందరి జీవితాలలో యోగ భాగం కావాలని ఒత్తిడి నుంచి ఉపశయనం పొందాలంటే యోగా సాధన ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మాట్లాడుతూ యోగా సాధన ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని అందుకు అనుగుణంగా సిలబస్ లో యోగ విద్య ఏర్పాటు చేసినామని తెలిపారు. ఈ కార్యక్రమమునకు కేర్ యోగ న్యాచురోపతి మెడికల్ కాలేజ్ సభ్యులు డాక్టర్ సుచరిత, నాగేశ్వరరావు మరియు యోగ బోధకులు పాల్గొనినారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కే రాజేంద్ర , శ్రీమతి వై శృతి , ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జునరావు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసినారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి....నగర కమిషనర్ పులి శ్రీనివాసులు...



**పెన్ పవర్, గుంటూరు, జూన్.20:**

దేశ ప్రధాని హాజరు కానున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఇప్పటికే సాదారణ ప్రజల్లో కూడా యోగా పట్ల ఆసక్తి కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం విరివిగా ప్రచార కార్యక్రమం చేపట్టిందని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం వైజాగ్ దక్షిణ ఎంఎల్ఏ వంశీ కృష్ణ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడులతో కలిసి వైజాగ్, భీమిలి ప్రాంతాల్లో శనివారం జరగనున్న యోగా కార్యక్రమంపై స్థానికంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా దినోత్సవాన్ని యోగాంధ్ర 2025 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్గేలా విస్తృతంగా ప్రచారం చేసిందని, ఈ నెల 21న వైజాగ్ లో జరిగే యోగా కార్యక్రమ విజయవంతంకు ముఖ్యమంత్రి నుండి స్థానిక ప్రజా ప్రతినిధి వరకు, రాష్ట్ర అధికారి నుండి సచివాలయ కార్యదర్శి వరకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో కృషి చేస్తున్నారన్నారు. భీమిలి ప్రాంతంలో సాదారణ ప్రజలు కూడా శనివారం జరిగే యోగా కార్యక్రమంలో భాగస్వాములమవుతామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది యోగా దినోత్సవ విజయవంతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

# మట్టిలో మాణిక్యం



**మాచర్ల జూన్ 20 (పెన్ పవర్)**

మాచర్ల మండలం రాయవరం గ్రామం లోనే చిలమకూరి శ్రీనివాస్ రెడ్డి పద్మావతి గారాలపట్టి చిలమకూరి నిత్యశ్రీ ఇటీవల జరిగిన మెడికల్ ఎంట్రన్స్ లో ఆల్ ఇండియా ఎంట్రన్స్ ర్యాంక్ 4,500 ర్యాంకు మరియు ఈ డబ్ల్యూ ఎస్ ర్యాంకు 401 సాధించి సాధించిన మన పలనాటి జిల్లా మాచర్ల మండలం రాయవరం గ్రామానికి సంబంధించిన శ్రీ చిలమకూరి నిత్యశ్రీని మదర్ తెరిసా సేవా సమితి వారు ఘనంగా సత్కరించారు పట్టణ ప్రముఖ సిహెచ్ నాగిరెడ్డి గారు వారి దంపతులు ఘనంగా సత్కరించి భవిష్యత్తులో ప్రముఖ వైద్యురాలుగా మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకొని సేవ చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సమితి సభ్యులు గా దే కిరీటిరెడ్డి అందుగుల చంద్రయ్య భాస్కర్ రెడ్డి చిన్నపరెడ్డి శాంతి రెడ్డి జడ్పీహెచ్ఎస్ ఖమ్మంపాడు హెడ్మాస్టర్ విజయ కుమారి శ్రీమతి పార్వతి హెడ్మాస్టర్ గారు ప్రముఖ లాయర్ అందుగుల జోజి కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ కుర్రి సాయి మార్ కొండారెడ్డి తదితరులు మరియు ప్రముఖ అడ్వకేట్ గట్ల సత్యనారాయణ రెడ్డి గుంజా ప్రసాద్ గారు తదితరులు పాల్గొని సత్కరించారు.

# యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కారంపూడి జూన్ 20 (పెన్ పవర్)**

యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం, శరీర దృఢత్వం, మానసిక ఆనందాన్ని పొందవచ్చుని అర్చన సిస్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కారంపూడి మండలంలోని స్థానిక ఎస్టి జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణంలో బ్రహ్మకుమారీస్ రాజయోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో యోగాంధ్ర శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైనందిన జీవితంలో మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే యోగాతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమం ఫాదర్ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ బినోమా, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాలుగోన్నారు.



## నాటక కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 20**

చత్రపతి శివాజీ పట్టాభిషేకం జరిగి 350 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంస్కార భారతి ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యంలో ఓరియంటల్ పాఠశాల గద్దలగుంట, ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం వారి సౌజన్యంతో ఈనెల 29 ఆదివారం నాడు నిర్వహిస్తున్న జయహో చత్రపతి శివాజీ నాటక ప్రదర్శన కరపత్రాన్ని.. గోడ పత్రాన్ని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను వారి పాఠశాలలో నిర్వహించి ఫైనల్స్ ను ఈ నెల 29 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం ఏకేవీకే కళాశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నగరంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తదనంతరం జరిగే నాటకాన్ని తిలకించవలసిందిగా ఓరియంటల్ పాఠశాల కరస్పాండెంట్ ఎన్ కోటి సూర్యనారాయణ కోరారు. చత్రపతి శివాజీ జీవితం యువతకు ఆదర్శమని ఈ నాటకం చూస్తే ఖచ్చితంగా యువత మంచిదారిలో నడుస్తారని తద్వారా దేశ రక్షణకు దేశ అభివృద్ధికి ఉపయోగపడతారని సంస్కార భారతి ప్రకాశం జిల్లా సెక్రెటరీ రంగమన్నారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఓరియంటల్ పాఠశాల పిఈటి సోమినేని సురేష్, ఎన్. శ్రీకాంత్, ఆనంద్, చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ జి రవికుమార్, ఈపూరు శివప్రసాద్, సంస్కార భారత సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యవసాయ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సభ



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 20**

వ్యవసాయ విద్యను అభ్యసించిన విద్యార్థులు డిగ్రీ తరువాత పీజీ కోర్సులు చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ అన్నారు.గురువారం రాత్రి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గౌరవ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ బోధన సిబ్బందితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ విద్యార్దులు డిగ్రీ పూర్తి చేసి ఇతర ఉన్నతమైన విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడి అధ్యాపకులకు,చదువుకున్న కళాశాలకు ,తల్లితండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 20**

నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన ప్రజావేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజల వద్ద నుండి పలు సమస్యల వినతులను అందుకున్నారు, సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కారం అయ్యో విధంగా చర్యలను తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి సత్యనారాయణ, రంగిశెట్టి రామకృష్ణ, కపిలవాయి విజయకుమార్ మరియు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.





# భూ సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్

## - ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 20**

జిల్లాలో భూ సమస్యలతో పాటు వివిధ సర్టిఫికెట్స్ కొరకు వచ్చే అర్జీపై రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరం పరిష్కరించి రెవెన్యు శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో జరిగిన రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి, రెవెన్యూ అధికారులతో కలసి కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, రెవెన్యూ శాఖ కు పని అప్పగిస్తే పని అయిపోతుందని, ఎలా చేయాలో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు రెవెన్యూ శాఖ ఇతర శాఖలకు ఆదర్శంగా ఉందని, రానున్న రోజుల్లో కుడా ఇతర శాఖలకు రెవెన్యూ శాఖ ఆదర్శంగా నిలవాలన్నారు. వివిధ భూ సమస్యలపై, సర్టిఫికెట్స్ కొరకు పేద ప్రజలు రెవెన్యూ కార్యాలయాలకు అర్జీలతో వస్తుంటారని, క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు వారి సమస్యలను సావదానంగా విని సత్వరం పరిష్కరించేలా రెవెన్యూ అధికారులు పనిచేసినప్పుడే ప్రజల్లో రెవెన్యూ శాఖపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. భూ సమస్యలతో పాటు వివిధ సర్టిఫికెట్స్ కొరకు వచ్చే అర్జీపై రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరం పరిష్కరించి రెవెన్యు శాఖకు మంచి తీసుకురావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులకు



సూచించారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖలో ఉత్తమ సేవలందించిన రెవెన్యూ ఉద్యోగులను, పదవీ విరమణ చెందిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్ సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కు సంబంధించి




బుక్స్, రికార్డ్స్ తో ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. తొలుత రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని మినీ స్టేడియం నుండి ఏర్పాటు చేసిన ర్యాలీ ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మినీ స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు కొనసాగింది. రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, పార్థసారథి, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి

### రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి - ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి

### రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 20**

పర్చూరు నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయిల్ ఫామ్ కంపెనీ అజంతా సోయ లిమిటెడ్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరితో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారని, వేలాది ఎకరాల్లో సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని,ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఆయిల్ ఫామ్ కు మంచి భవిష్యత్తు ఉందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.ఆయిల్ ఫామ్ సంబంధిత ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉందన్నారు. లాభదాయక పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపుతారన్నారు. దీనికి అవసరమైన విత్తనాలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు వంటి అన్ని విషయంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఫ్యాక్టరీ ఏర్పడితే స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు లబ్ధి చేకూరుతుందన్నారు.వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం కలుగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.మార్టూరు మండల ఉద్యాన రైతులు వినూత్న సాగుకు మారలేలా ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం నుంచి పామాయిల్ సాగు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఒక హెక్టార్కు రూ.20 వేల విలువచేసే 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. అంతేకాక నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5250 చొప్పున హెక్టార్కు మెయింటెనెన్స్ కింద పెట్టుబడి అందజేసేలా కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖకు అనుసంధానించిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజంతా సోయా కంపెనీ ప్రాజెక్టు హెడ్ పాశం సుధాకర్ రెడ్డి , మేనేజర్ సర్తాజ్ బాషా, హార్టికల్చర్ అధికారి హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలు

### నియోజకవర్గ పరిశీలకులు కనుమూరి బాజీ స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జూన్ 20**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు మూల స్తంభాల లాంటివారని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలికులు కనుమూరి బాజీ చౌదరి చెప్పారు శుక్రవారం నాడు పొదిలి పట్టణంలోని సాయి కళ్యాణ మండపంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల కార్యకర్తల సర్వసభ్య సమావేశం జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాజీ చౌదరి మాట్లాడుతూ పార్టీ పరంగా కార్యకర్తలకు సరైన న్యాయం జరుగుతుందని చెప్పారు రాష్ట్రంలోని తెలుగు దేశ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లో కి తీసుకొని వెళ్లాలని సూచించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు పాఠశాలలో విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 20**

పాఠశాలల్లో గుణాత్మక విద్య అందించుటకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ విద్యా సంబంధిత పథకాలను వినియోగించుకొని విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని ఉప్పలపాడు గ్రామం నకు చెందిన మండల తెలుగు యువత నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్ అధ్యక్షతన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే ఉద్దేశంతో విద్యా వసతులు, ఉచిత యూనిఫారాలు, స్టడీ మెటీరియల్ , మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం వంటి అనేక పథకాలు ప్రభుత్వం అమలు చేసిందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అందరూ విద్యార్థి మిత్ర కిట్ లో ఉన్నటువంటి యూనిఫారాలు వెంటనే కుట్టించుకొని జులై 5వ తేదీ జరగబోయే మెగా పిటియం సమావేశానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారము, బెల్టు, షూలు కిట్ లో ఉన్నటువంటి అన్ని పరికరాలు గ్రామస్తుల సమక్షంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వెంకటరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎలికా శ్రీనివాసులు, ఎస్ వహీద్, జోష్ణ, గ్రామ పెద్దలు కత్తులపల్లి వెంకటరెడ్డి,పులి రాజశేఖర్, రసూల్, బలబద్ర యేసయ్య తదితరులు పాల్గొన్నారు.